అవమానించడమే మార్పా?

- భగ్గుమన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- వాడవాడలా సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం
- మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాల్సిందే..
- అక్రమ అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ శ్రేణులు

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ అర్చన, నాయకులు

అక్రమంగా రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు బీఆర్ఎస్ నాయకులను తరలించిన దృశ్యం

గౌతమ్‌నగర్ కూడలిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, మహిళా నాయకులు

బండ్లగూడ, ఆగస్టు 1: నిండు శాసన సభలో మహిళా ఎమ్మెల్యేలు సబితాఇంద్రా రెడ్డి, సునితాలక్ష్మారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి అవమానించిన తీరును వ్యతిరేకిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. మహిళలను అవమానించడమే మార్పా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించా రు. బండ్లగూడ సన్‌సిటీలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి నాయకులతో కలిసి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల కోళ్ల నాగారాజును ఇంటి వద్దే అరెస్ట్ చేసి నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, నాయకులు ధర్మారెడ్డి, సుభాస్‌రెడ్డిలతో పాటు మరికొంత మందిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఇతర మంత్రులు సబితాఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టు

మణికొండ: సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల డిమాండ్ చేస్తూ మర్రిచెట్టు కూడలి వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. రాయదుర్గం పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మణికొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, కౌన్సిలర్ నవీన్‌కుమార్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, ముత్తంగి లక్ష్మయ్య, డాక్టర్ కీర్తిలత, సురేఖ, రేఖ, సుమ, ఉపేంద్రనాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, భాను, మల్లపురం శ్రీనివాస్, ఉసేన్, శివముదిరాజ్, ఆరిఫ్, ఉదయ్, శివ, మహేశ్, ఏ.రమేశ్, గురుకుల నవీన్ పాల్గొన్నారు.

పిరం చెరువు బీఆర్ఎస్ సీనియర్ నేత నాగరాజును అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

సీఎం కు గుణపాఠం తప్పదు

శంషాబాద్ రూరల్: సీఎం రేవంత్‌కు గుణపాఠం తప్పదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీశ్ అన్నారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం దిష్టిబొమ్మను శంషాబాద్ పట్టణంలో దహనం చేశారు. అనంతరం ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, మండల కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, లీగల్ సెల్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గౌస్‌పాషా, బిక్యానాయక్ పాల్గొన్నారు.

వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

హిమాయత్‌నగర్: సభలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హిమాయత్‌నగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జె.హేమలతయాదవ్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలపై సీఎం చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ విఠల్‌వాడి చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ నేతలు బాబు యాదవ్, కొల్కుల శ్రీకాంత్, రామకృష్ణను నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కృష్ణయాదవ్, కమల్, అరవింద్ యాదవ్, రామకృష్ణయాదవ్, రఘు, జనార్దన్, రఘువేందర్, మురళి పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో

మైలార్‌దేవ్‌పల్లి: సీఎం రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ యువజన విభాగం మైలార్‌దేవ్‌పల్లి అధ్యక్షుడు రఘు యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అంసెబ్లీలో మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గురువారం ఆరాంఘర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బండి రాజేశ్‌యాదవ్, రాముయాదవ్, లక్ష్మిరాజ్, సరితమహేశ్, రమేశ్‌ముదిరాజ్, మహేశ్‌రెడ్డి, చిరంజీవి, సోమ శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్‌కురుమ, నరేశ్‌యాదవ్, రవి, కిషోర్, సూర్యం, సుమన్, శేఖర్, జగన్, నరేశ్ పాల్గొన్నారు.

గౌతమ్‌నగర్ కూడలిలో

జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నేతృత్వంలో ఫిలింనగర్ గౌతమ్‌నగర్ చౌరస్తా వద్ద సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు శంకర్, కురుమూర్తి, ఓర్సు రమేశ్, మహేశ్, హరీష్, సాగర్, ప్రభాకర్, వెంకటేశ్, జగన్, అనిల్, బీఆర్ నగర్ మహేశ్, మనోజ్, నవీన్, మహిళా సంఘం నాయకులు మారమ్మ, జ్యోతి, భారతి, హనుమమ్మ, సుజాత, షాహిన్, శిరీష, సంతోషి, అనురాధ, నీరజ, బాలమణి పాల్గొన్నారు. కార్పొరేటర్‌తో పాటు ఆందోళనకారులను ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సన్ సిటీలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బండ్లగూడ బీఆర్ఎస్ శ్రేణులు



విఠల్‌వాడి చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మండల విద్యాధికారిగా శంకర్‌రాథోడ్

బండ్లగూడ, ఆగస్టు 1: రాజేంద్రనగర్ మండల విద్యాధికారిగా శంకర్‌గౌడ్ బాధ్యతలను గురవారం స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రాంరెడ్డి శంషాబాద్ మండల విద్యాధికారిగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తాపీమేస్త్రీ హత్య

బండ్లగూడ, ఆగస్టు 1: తాపీమేస్త్రీ దారుణ హత్యకు గురైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏసీపీ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళికనగర్‌కు చెందిన రేణుబాబు(35) స్థానికంగా తాపీమేస్త్రీగా పని చేస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అతనిని బండ్లగూడలోని ప్లీజెంట్ వెంచర్లో బండరాళ్లతో మోది హత్య చేశారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. బండరాళ్లతో కొట్టిచంపడంతో మృతుడిని గుర్తించడం ఇబ్బందిగా మారిందన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

20 తులాల ఆభరణాలు చోరీ

వెంగళరావునగర్, ఆగస్టు 1: ట్రావెల్స్ బస్సులో 20 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటనపై మధురానగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఓల్డ్ అల్వాల్‌కు చెందిన స్వర్ణ(34) తన తల్లి విజయ (64)తో కలిసి కడప నుంచి హైదరాబాద్‌కు బస్సులో బయలుదేరారు. ఓల్డ్ అల్వాల్‌లోని లయోలా అకాడమీలో ప్రొఫెసర్‌గా పనిచేసే స్వర్ణ తన లగేజీ బ్యాగ్‌లో 20 తులాల బంగారు ఆభరణాలను దాచి బస్సు ర్యాక్‌లో ఉంచింది. ఆ తర్వాత తల్లిబిడ్డలు నిద్రలోకి జారుకున్నారు. బస్సు ఎస్ఆర్‌నగర్ వద్దకు వచ్చాక చూసుకోగా ఆభరణాలు కనిపించలేదు. చోరీకి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య బిడ్డల అదృశ్యం.. ఫిర్యాదు

వెంగళరావునగర్, ఆగస్టు 1: నిద్రలో ఉన్న భర్తను వదిలి ఇద్దరు బిడ్డలతో ఓ ఇల్లాలు అదృశ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఓంనగర్‌లోని గంగమ్మ ఆలయ సమీపంలో ఉండే ఎన్.కురుమూర్తి(36) కుటుంబంతో నివాసం ఉంటున్నారు. గతనెల 16న సాయంత్రం ఇంటికొచ్చి నిద్రించాడు. రాత్రి 2గంటలకు మెలకువ వచ్చి చూస్తే ఇంట్లో అతని భార్య రజిత(26), కుమార్తెలు రాధిక(10), భానమతి(7) కనిపించలేదు. కురుమూర్తి తన భార్య రజిత ఫోన్ నంబర్‌కు ప్రయత్నించగా ఫోన్ స్విచ్ఛాఫ్ ఉంది. జాడ కోసం 15 రోజులుగా వెతికినా ఆచూకీ లభించలేదు. మాదాపూర్‌లోని ఇనార్బిట్‌మాల్‌లో పనిచేసే సహోద్యోగి అన్విశ్ వద్దకు వెళ్లినట్టు తెలుసుకున్నాడు. అన్విశ్‌కు ఫోన్ చేయగా ఆమె తనతోనే ఉందని దుర్భాషలాడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితుడి భార్యకు వేధింపులు

వెంగళరావునగర్, ఆగస్టు 1: స్నేహితుడిని నమ్మి ఇంట్లోకి ఆహ్వానిస్తే భార్య పైనే కన్నేసి లోబర్చుకున్నాడు. తప్పు తెలుసుకొని ప్రియుడిని దూరంపెట్టింది వివాహిత. అయినా భర్తను విడిచిపెట్టి రావాలని, తనను పెళ్లాడాలని, లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానంటూ వేధించాడు. విసిగిపోయిన యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రహ్మాత్‌నగర్ సమీపంలోని యాదగిరినగర్‌లో ఉండే వ్యాపారికి సనత్‌నగర్‌కు చెందిన నిఖిల్(28) స్నేహితుడు. ఒకరోజు నిఖిల్‌ను తన ఇంటికి ఆహ్వానించాడు. అప్పటి నుంచి తన మిత్రుడి ఇంటికెళ్లి ప్రేమ పేరుతో వివాహిత(25)ను నిఖిల్ లోబర్చుకున్నాడు. తన తప్పు తెలుకొని నిఖిల్‌ను దూరం పెట్టింది. ఫోన్లు, మెసేజ్‌లను పట్టించుకోలేదు. దీంతో నిఖిల్ ఆమె ఇంటికెళ్లి వేధింపులకు గురి చేసేవాడు. విసిగిపోయిన వివాహిత బుధవారం మధురానర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేశాక.. 'నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా.. నన్ను కాదనుకున్న నీవు, నీ భర్తతో కాపురం ఎలా చేస్తావో చూస్తానంటూ అసభ్య పదజాలంతో దూషించి దాడి చేశాడు నిఖిల్. వీధిలో అందరి ముందు అల్లరి చేసి పరువు తీస్తున్న నిఖిల్‌పై మరోసారి బుధవారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితుడి భార్యకు వేధింపులు

వెంగళరావునగర్, ఆగస్టు 1: స్నేహితుడిని నమ్మి ఇంట్లోకి ఆహ్వానిస్తే భార్య పైనే కన్నేసి లోబర్చుకున్నాడు. తప్పు తెలుసుకొని ప్రియుడిని దూరంపెట్టింది వివాహిత. అయినా భర్తను విడిచిపెట్టి రావాలని, తనను పెళ్లాడాలని, లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానంటూ వేధించాడు. విసిగిపోయిన యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రహ్మాత్‌నగర్ సమీపంలోని యాదగిరినగర్‌లో ఉండే వ్యాపారికి సనత్‌నగర్‌కు చెందిన నిఖిల్(28) స్నేహితుడు. ఒకరోజు నిఖిల్‌ను తన ఇంటికి ఆహ్వానించాడు. అప్పటి నుంచి తన మిత్రుడి ఇంటికెళ్లి ప్రేమ పేరుతో వివాహిత(25)ను నిఖిల్ లోబర్చుకున్నాడు. తన తప్పు తెలుకొని నిఖిల్‌ను దూరం పెట్టింది. ఫోన్లు, మెసేజ్‌లను పట్టించుకోలేదు. దీంతో నిఖిల్ ఆమె ఇంటికెళ్లి వేధింపులకు గురి చేసేవాడు. విసిగిపోయిన వివాహిత బుధవారం మధురానర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేశాక.. 'నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా.. నన్ను కాదనుకున్న నీవు, నీ భర్తతో కాపురం ఎలా చేస్తావో చూస్తానంటూ అసభ్య పదజాలంతో దూషించి దాడి చేశాడు నిఖిల్. వీధిలో అందరి ముందు అల్లరి చేసి పరువు తీస్తున్న నిఖిల్‌పై మరోసారి బుధవారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిమ్స్‌పై ఫేక్ కథనాలను నమ్మొద్దు

ఖైరతాబాద్, ఆగస్టు 1: నిమ్స్ దవాఖానపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో ఫేక్ కథనాలు వస్తున్నాయని, వాటిని నమ్మవద్దని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిమ్స్‌లో ఓ రోగి చనిపోయడని, అతని కుటుంబ సభ్యులకు డెత్ సర్టిఫికేట్ ఇచ్చి పంపామని, తదనంతరం ఆ వ్యక్తి లేచి కూర్చున్నాడంటూ ఓ సామాజిక మద్యమం వేదికగా అసత్యపు కథనాలు వచ్చాయని, కొందరు వాటిని అదే మాద్యమాల్లో విస్తరించారని తెలిపారు. నిమ్స్‌లో ఆ కథనంలో వచ్చిన పేరుతో రోగులెవరూ అడ్మిట్ కాలేదని, ఇది పూర్తిగా నిరాధారమైన కథనమని తెలిపారు. ఇలాంటి వాటి వల్ల నిమ్స్ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. ఇలాంటి కథనాలను వేసే ముందు నిమ్స్ యాజమాన్యాన్ని సంప్రదించాలన్నారు.

వివిధ లా కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 1: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ తదితర కోర్సుల సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఫీజు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ/ఐడీ) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 9లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 12వ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

నకలు పొందేందుకు... దరఖాస్తులు

ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే ఎంబీఏ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ. 1,000 చొప్పున చెల్లించి ఈ నెల 14లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఠాణా నుంచి నిందితుడి పరార్

వెంగళరావునగర్, ఆగస్టు 1: పోలీసులకు మస్కాకొట్టి ఠాణా నుంచి ఓ నిందితుడు పారిపోయాడు. వెంగళరావునగర్ డివిజన్ యాదగిరినగర్‌లో నల్లా చోరీలు పెరిగిపోవడంతో సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించారు. పుటేజ్‌లో నిందితుడు కనింపించాడు. దీంతో వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. బస్తీవాసులు నిఘాపెట్టి బుధవారం రాత్రి ఓ ఇంట్లోకి జొరబడి ట్యాప్‌ను చోరీ చేస్తుండగా స్థానికులు పట్టుకొని మధురానగర్ పోలీసులకు అప్పగించి, కాలనీ జనరల్ సెక్రటరీ కె.మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు వికాస్ నేపాల్‌కు చెందినవాడు. కాగా పోలీసుల కళ్లుగప్పి అక్కడి నుంచి పరారయ్యాడు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్ పిలుపు

జూబ్లీహిల్స్, ఆగస్టు 1: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమల నియంత్రణకు కృషి చేయాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం బంజారాహిల్స్‌లోని పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎన్‌బీటీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యార్థులు, కాలనీ వాసులకు డెంగీ, మలేరియా, చికెన్ గున్యా నివారణ, దోమల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డెంగీ పై అవగాహనలో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమానికి రవీందర్ నాయక్ హాజరై మాట్లాడారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వతో దోమలు వృద్ధి చెందుతాయని, వారానికోసారి ఇంట్లో డ్రమ్ములు, బిందెలు, బకెట్లు తదితర వాటిల్లో నీటిని మార్చాలని, నీటి నిల్వ ఉన్న పాత్రలపై మూతలు పెట్టాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి ఇంట్లో దోమలు నిల్వ ఉండే పనికిరాని వస్తువులను తొలగించాలన్నారు. అనంతరం ఎన్‌బీటీ నగర్‌లో డెంగీ బాధితులు, జ్వర బాధితుల గురించి వాకబ్ చేసి సంబంధీకులకు చికిత్స, తగు జాగ్రత్తలను వివరించారు. బంజారాహిల్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జ్వరం, డెంగీ కేసుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎంటమాలజీ డా.రాంబాబు, డీఎం అండ్ హెచ్.ఓ డా.వెంకట్, సీనియర్ ఎంటమాలజిస్ట్ రజిని, సంబంధిత ఏఈలు పాల్గొన్నారు.

మహాగణపతికి పాదపూజ

ఖైరతాబాద్, ఆగస్టు 1: ఖైరతాబాద్‌లో కొలువదీరనున్న మహాగణపతి మట్టి విగ్రహ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు స్టీలు, వైర్లతో విగ్రహ రూపాన్ని తయారు చేశారు. సుమారు 70 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న విగ్రహ పాదాలను తొలుత మట్టితో అంకురార్పణ చేశారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి పాదపూజ నిర్వహించారు. నేడు స్వామి వారి పూర్తి నమూనాను ఆవిష్కరిస్తామని ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి రాజ్ కుమార్ తెలిపారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 1: ఆషాఢమాసంలో నిర్వహించే గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ బోనాల అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. శంషాబాద్ మండలం కేబీ దొడ్డిలో గురువారం అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు సుమిత్ర, చంద్రశేఖర్, నాయకులు మల్లికార్జున్, అలమనేటి గోపాల్, అచ్చిత్‌కుమార్, బైండ్ల కుమార్, శివశంకర్, కపిల్, శ్రీకాంత్, నవీన్, మంద రాము, లక్ష్మణ్, బాల్ రాజు, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బండ్లగూడ, ఆగస్టు 1: రాజేంద్రనగర్ ప్రధాన రహదారిపైన ఉన్న ఈదమ్మ, భూలక్ష్మమ్మ ఆయలంలో బోనాల సందర్భంగా అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించగా, ఆలయ కమిటీ సభ్యులు మహా అన్న ప్రసాదంగా గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు కమిటీ సభ్యుడు వై.శ్రీధర్ తెలిపారు.

చోరీ కేసులో నలుగురి నిందితుల అరెస్ట్

- 16లక్షల నగదు, ఇన్నోవా, ద్విచక్ర వాహనం స్వాధీనం - వివరాలను వెల్లడించిన డీసీపీ శ్రీనివాస్

బండ్లగూడ, ఆగస్టు 1: జూలై 20న అర్ధరాత్రి కాటేదాన్ భారతి ట్రేడర్స్‌లో జరిగిన రూ.50లక్షల దొంగతనం కేసులో పోలీసులు కేసును చేధించారు. నలుగురి నిందితులతో పాటు రూ.16లక్షల నగదు, ఇన్నోవా కారు, బైకును స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలను డీసీపీ శ్రీనివాస్ గురువారం వెల్లడించారు. కాటేదాన్ పరిశ్రమికవాడలో మహేందర్ కుమార్ అనే వ్యక్తి భారతి ట్రేడర్స్ పేరుతో బ్యాటరీల దుకాణం నిర్వహిస్తున్నారు. గత నెలలో 11 మంది గ్యాంగ్ గత నెల 20న అర్ధరాత్రి దుకాణంలోకి చొరబడ్డారు. అక్కడే నిద్రిస్తున్న నరేశ్‌కుమార్, కిషన్‌లను కత్తితో బెదిరించి బీరువాలో ఉన్న రూ.50లక్షలు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న యజమాని మహేందర్‌కుమార్ 21న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి వివరాలను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేశారు. అకిల్, అద్నాన్, మహ్మద్‌సైఫ్, మోసిన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా విషయం ఒప్పుకున్నారు. వీరి నుంచి రూ.16లక్షల నగదు, ఇన్నోవా కారు, బైకును స్వాధీనం చేసుకున్నారు. మిగిత వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. యజమాని నిర్లక్ష్యంతోనే చోరీ జరిగిందని డీసీపీ తెలిపారు. రూ.50లక్షలకు సంబంధించిన వివరాలు ఆదాయపు పన్ను వారికి వివరాలు తెలుపాల్సి ఉందని వెల్లడించారు.

పలుగు, పార పట్టిన కార్పొరేటర్

వెంగళరావునగర్, ఆగస్టు 1: జల మండలి అధికారులపై వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా ఉంటే సహించబోనని ఆమె హెచ్చరించారు. గురువారం మసీదుగడ్డలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీలో రోడ్లను తవ్వి పెట్టడంతో నీటిలో మురుగు నీరు కలుస్తుందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తవ్విన మట్టికుప్పలను తొలగించాలని ఎన్ని మార్లు చెప్పినా పట్టించకోక పోయేసరికి, కార్పొరేటరే స్వయంగా పలుగు, పార పట్టి తొలగించారు. పనులు చేయకుంటే వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ప్రజలతో ఆందోళన చేపడ్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

బండ్లగూడ, ఆగస్టు 1: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు అన్నివిభాగాల అధికారులు, ప్రజలతో కలిసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలన్నారు.

కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

బండ్లగూడ, ఆగస్టు 1: కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుంపడిందని కార్పొరేటర్ అర్చన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి కోర్టు వద్ద రూ.30లక్షలతో చేపట్టనున్న సీసీరోడ